క్లుప్తంగా

ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించాలి



సమావేశంలో మాట్లాడుతున్న వైద్యాధికారి

నూతనకల్ : వైద్యసిబ్బంది ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించేలా చూడాలని ఎంపీపీ భూరెడ్డి కళావతిసంజీవరెడ్డి, జెడ్పీటీసీ కందాల దామోదర్‌రెడ్డి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నిర్వహించిన జన ఆరోగ్య సమితి సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. గ్రామాల్లో ప్రతి ఒక్కరికీ వైద్య సేవలను అందించడం కోసం సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండాలని సూచించారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి అశ్రితారెడ్డి, వైద్యసిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో పోలీసుల కవాతు



అవగాహన కల్పిస్తున్న పోలీసు అధికారులు

సూర్యాపేట క్రైం : పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సూర్యాపేట రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఎర్కారం, బాలెంల గ్రామాల్లో శనివారం సీఐఎస్ఎఫ్ సిబ్బంది, సివిల్ పోలీసు సిబ్బంది కవాతు నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా ముందస్తు చర్యగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, గొడవలు జరగకుండా, ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు సహకరించాలన్నారు. కార్యక్రమంలో ట్రైనీ ఎస్పీ రాజేష్‌మీనా, సూర్యాపేట డీఎస్పీ రవి, రూరల్ సీఐ సురేందర్‌రెడ్డి, ఎస్‌ఐ ఆర్ బాలునాయక్, సర్కిల్ ఎస్‌ఐలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యం



పనులకు శంకుస్థాపన చేస్తున్న సైదులు

పెన్‌పహాడ్ : గ్రామాల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే సాధ్యమని యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకుడు దొంగరి సైదులు అన్నారు. శనివారం మండలంలోని దూపహాడ్ గ్రామంలో ఉపాధిహామీ నిధులు రూ.5లక్షలతో నిర్మించనున్న సీసీరోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. గ్రామ ప్రజలందరూ ఐక్యంగా ఉండి గ్రామాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి చేసుకోవాలని ప్రజలకు సూచించారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ పిన్నెని కోటేశ్వర్‌రావు, పంచాయతీ కార్యదర్శి సిగ ఉపేందర్, అర్తి కేశవులు, దొంగరి వెంకన్న, బిట్టు వీరయ్య, జనార్దన్, కీత రామకృష్ణ, నిమ్మల కనకయ్య పాల్గొన్నారు.

ఉద్యమాలతోనే బీసీ కులగణన జీఓ జారీ



పాదయాత్రలో పాల్గొన్న నాయకులు

తిరుమలగిరి (తుంగతుర్తి) : బీసీల ఉద్యమాలతోనే ప్రభుత్వం కుల గణనకు జీఓ జారీ చేసిందని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు తన్నీరు రాంప్రభు అన్నారు. చట్టసభల్లో బీసీలకు వాటా కల్పించాలని కోరుతూ బీసీ జేఏసీ, తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మహబూబ్‌నగర్ నుంచి చేపట్టిన పాదయాత్ర శనివారం మండల కేంద్రానికి చేరింది. ఈ సందర్భంగా పాదయాత్రకు స్థానిక నాయకులు స్వాగతం పలికారు. అనంతరం పలువురు మాట్లాడుతూ.. దేశంలో అత్యధిక జనాభా కలిగిన బీసీలకు విద్య, ఉద్యోగ, రాజకీయ, ఆర్థిక రంగాల్లో వాటా కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కొత్తగట్టు మల్లయ్య, బ్రహ్మం, నరేందర్, సిద్దేశ్వర్, నరేందర్‌గౌడ్, వనజ, వనిత, సతీష్‌కుమార్, పెసర స్వామి తదితరులు పాల్గొన్నారు.

11కేవీ విద్యుత్ వైర్ల తొలగింపు

ఆత్మకూర్ (ఎస్) : మండలంలోని ముక్కుడు దేవులపల్లి గ్రామంలో ఇళ్లపై, పాఠశాలపై ప్రమాదకరంగా ఉన్న 11కేవీ విద్యుత్ వైర్లను శనివారం అధికారులు తీయించారు. మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి ప్రత్యేక నిధులతో అధికారులు విద్యుత్ వైర్ల మళ్లింపు కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ లైన్లతో చాలా ఇబ్బందులు పడుతున్నామని విద్యుత్ లైన్ మళ్లింపుకు సహకరించిన మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి, మాజీ మంత్రి దామోదర్‌రెడ్డికి గ్రామస్తులు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్‌లు ఇరుగు మనిషామధుకర్, ఫాతిమా ఫయాజ్, మందడి రాఘవరెడ్డి, మల్లారెడ్డి, ఇరుగు లచ్చయ్య, వెంకన్న, భిక్షం, తదితరులు ఉన్నారు.

ప్రయాణం నరకప్రాయం

- గుంతలమయంగా రామచంద్రాపురం వెళ్లే మట్టిరోడ్డు
- ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు, వాహనదారులు



జాతీయ రహదారి నుంచి రామచంద్రపురం గ్రామానికి వెళ్లే మట్టిరోడ్డు

మద్దిరాల : నాయకులు మారినా, ప్రభుత్వాలు మారినా అభివృద్ధి మాత్రం ఎక్కడేసిన గొంగడి అక్కడే అన్నట్లుగా ఉంది మండలంలోని రామచంద్రపురం గ్రామ పరిస్థితి. ఈ గ్రామానికి వెళ్లాలంటే మండలంలోని 365 జాతీయ రహదారి నుంచి దాదాపు 2కిలోమీటర్ల వరకు ఉంటుంది. ఈ రోడ్డు మట్టిరోడ్డు కావడంతో పూర్తిగా గుంతలమయంగా తయారై ప్రయాణం నరకప్రాయంగా మారింది. ఇప్పటికీ గ్రామానికి బీటీరోడ్డు సౌకర్యం లేక గ్రామస్తులు, వాహనదారులు రాత్రి సమయంలో ప్రయాణించాలంటే తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. 10సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో గ్రామానికి బీటీరోడ్డు వస్తుందని ఆశతో ఎదురుచూసిన గ్రామ ప్రజలకు తీరా ఎన్నికల ముందు అప్పటి ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ రూ.20లక్షలు మంజూరు చేయించి 500మీటర్ల వరకు సీసీరోడ్డు వేయించారు. కేవలం ఓట్ల అప్పుడు మాత్రమే వచ్చి ఓట్లు అడుగుతారు కాని తమ కష్టాలను మాత్రం పాలకులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అదే విధంగా ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రోడ్డుకు ఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.5లక్షలు మంజూరు చేయించి కొంత సీసీరోడ్డు వేయించారు, అయినా మరో కిలోమీటర్‌పైనే మట్టిరోడ్డుగా మిగిలి ఉంది. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి గ్రామానికి మిగిలిన ఉన్న మట్టిరోడ్డును బీటీ రోడ్డుగా లేదా సీసీరోడ్డుగా నైనా మార్చాలని గ్రామ ప్రజలు ముక్తకంఠంతో కోరుతున్నారు.

రోడ్డును సీసీగా మార్చాలి



గ్రామాలకు రవాణా సౌకర్యం బాగున్నప్పుడే ఆయా గ్రామాల అభివృద్ధి జరుగుతుంది. మా గ్రామానికి సరైన రోడ్డు సౌకర్యం లేక నానా అవస్థలు పడుతున్నాం. వైద్యం కోసం, ఇతర వ్యాపారాల నిమిత్తం ఈ మట్టిరోడ్డుపై వెళ్లాలంటే చాలా ఇబ్బందిగా ఉంటుంది. ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి మిగిలిన మట్టిరోడ్డును సీసీరోడ్డుగా మార్చి గ్రామ అభివృద్ధికి సహకరించాలి.

– తిరుమలేష్, రామచంద్రపురం

ప్రతిపాదనలు పంపాం

గ్రామానికి వెళ్లే మట్టిరోడ్డుకు గతంలో కొంత సీసీరోడ్డు నిర్మాణం జరిగింది. ప్రస్తుతం మిగిలిఉన్న కిలోమీటర్ పైన గల మట్టి రోడ్డుకు నిధులు మంజూరు చేయాలని ఈ మధ్యనే ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపించాం. ప్రతిపాదనల తగ్గట్టుగా ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు కాగానే మిగిలిన పనులు పూర్తి చేస్తాం.

– లావణ్య, పంచాయతీరాజ్, ఏఈ

దళితుల అభ్యున్నతికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

- ఎమ్మెల్యే మందుల సామేల్



అంబేద్కర్ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే మందుల సామేల్

తుంగతుర్తి : దళితుల అభ్యున్నతికి సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో రూ.కోటి వ్యయంతో నిర్మించిన అంబేద్కర్ భవనాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. దేశ ప్రజలందరికీ హక్కులు, రిజర్వేషన్ కల్పించిన మహనీయుడు డాక్టర్ బీఆర్.అంబేద్కర్ అని, దేశంలోని ప్రజలంతా అంబేద్కర్ రూపొందించిన హక్కులు, రిజర్వేషన్లను సద్వినియోగం చేసుకొని యువత ఉచిత విద్యను స్వీకరించి ఉన్నతమైన ఉద్యోగాలు పొందాలన్నారు. ప్రతి వ్యక్తి జీవితంలో విద్యకు ప్రాముఖ్యత ఇచ్చినప్పుడే విజయం సాధించి స్థిరపడతారని అన్నారు. అనంతరం కేజీబీవీ పాఠశాల ఎస్ఓ, అధ్యాపక బృందం, విద్యార్థులు ఎమ్మెల్యేను కలిసి పాఠశాల సమస్యలపై వివరించారు. కార్యక్రమంలో డీఈఈ కొండయ్య, ఏఈఈ రాంబాబు, తహసీల్దార్ చామల రమణారెడ్డి, ఎంపీఓ భీంసింగ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్, ఓరుగంటి సత్యనారాయణ, తిరుమలప్రగడ కిషన్ రావు, పాలకుర్తి రాజయ్య, మద్ది కృష్ణమూర్తి, పెండెం రామ్మూర్తి, ప్రవీణ్‌రెడ్డి, ఉప్పుల రాంబాబు, అజయ్‌కుమార్, గంగరాజు యాదవ్, గుండగాని మహేందర్‌గౌడ్, ఆకారపు ముత్తిలింగం, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీదత్తాత్రేయస్వామి విగ్రహ పునఃప్రతిష్ఠ



పూజల్లో పాల్గొన్న భక్తులు

భానుపురి (సూర్యాపేట) : పట్టణంలోని సాయినగర్‌లో గల సాయిబాబా దేవాలయంలో శ్రీ దత్తాత్రేయస్వామి విగ్రహ పునఃప్రతిష్ఠ మహోత్సవాన్ని శనివారం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ సవరాల సత్యనారాయణ మాట్లాడుతూ.. శ్రీ దత్తాత్రేయ స్వామి విగ్రహ పునః ప్రతిష్ఠ కార్యక్రమాలు మూడు రోజుల పాటు పూర్ణాహుతి, హోమాలతో దిగ్విజయంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించామన్నారు. కార్యక్రమంలో యాదాద్రి జిల్లా డిప్యూటీ కలెక్టర్ జగన్నాథరావు దంపతులు, అర్చకులు విశ్వేశ్వరశర్మ, గంగాధరశర్మ, కమిటీ సభ్యులు శంకర్‌లాల్, మురళీకృష్ణ, రామారావు, దోసపాటి గోపాల్, రాచర్ల కమలాకర్, సత్యం, పెద్దిరెడ్డి రాజా తదితరులు పాల్గొన్నారు.

మాదిగలను విస్మరిస్తున్న కేంద్ర ప్రభుత్వం

- మాదిగ జేఏసీ చైర్మన్ పిడమర్తి రవి



సమావేశంలో మాట్లాడుతున్న రవి

భానుపురి (సూర్యాపేట): ఏబీసీడీ వర్గీకరణ పేరుతో కేంద్ర ప్రభుత్వం మాదిగల విస్మరిస్తుందని మాదిగ జేఏసీ చైర్మన్, ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మన్ పిడమర్తి రవి అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని పబ్లిక్ క్లబ్ లో మాదిగల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని మాదిగ జేఏసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొండమీద గోవిందరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పదేళ్లుగా ఎస్సీ వర్గీకరణ చేయకుండా అనేక కమిటీల పేరుతో కాలయాపన చేస్తూ మాదిగలను అన్ని రంగాల్లో ఎదగనీయకుండా చేసిందని విమర్శించారు. మాదిగలకు జనాభా దామాషా ప్రకారం విద్య, వైద్య, రంగాల్లో రిజర్వేషన్ సౌకర్యం కల్పించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు బొజ్జ ఎడ్వర్డ్, బొజ్జ సంజయ్, మాదిగ జెఫన్యా, బెజవాడ శ్రవణ్, నూక పంగు ఈదయ్య, రాం సైదులు, మామిడి మట్టయ్య, బచ్చల కూరి జానయ్య, గరిడేపల్లి ఎంపీటీసీ కడప ఇసాక్, కొండ మీద వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

రేపు ఉచిత కంటి వైద్యశిబిరం

భానుపురి (సూర్యాపేట) : సూర్యాపేట పట్టణంలోని తెలంగాణ ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం కార్యాలయంలో 18న వరంగల్‌కు చెందిన మాక్సీవిజన్ శరత్ లేజర్ కంటి ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం ఏర్పాటు చేస్తున్నట్లు సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు దండ శ్యాంసుందర్ రెడ్డి, సుదగాని నాగేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ప్రభుత్వం పెండింగ్ డీఏను ప్రకటించాలి



సమావేశంలో మాట్లాడుతున్న పెంటయ్య

సూర్యాపేటటౌన్ : పెండింగ్‌లో ఉన్న డీఏలను ప్రభుత్వం వెంటనే ప్రకటించాలని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అదనపు ప్రధాన కార్యదర్శి తెల్కలపల్లి పెంటయ్య అన్నారు. శనివారం పట్టణంలోని సంఘం కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. పదోన్నతులు, ఇతర దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం ఇటీవల నిర్వహించిన సమావేశంలో తీసుకున్న నిర్ణయం మేరకు స్కావెంజర్స్, విద్యాలయాలకు ఉచిత విద్యుత్‌ను ఈనెల నుంచే అమలు చేయాలన్నారు. పదోన్నతులు, బదిలీలు పూర్తి చేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో సంఘం జిల్లా అధ్యక్షురాలు పర్వతం సంధ్యారాణి, రాష్ట్ర ఉపాధ్యక్షుడు బెల్లం కొండ రాంమూర్తి, గవ్వా జ్యోతి, జ్యోతి, బ్రహ్మచారి, శ్రీనివాస్, దేవరాజు, జితెందర్‌రెడ్డి, శ్రీనివాసాచారి, గోవర్ధన్, పూల్‌సింగ్, శ్రీనివాసరావు, నవీన్, కృష్ణారెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, సంతోష్, సురేష్, శ్రీధర్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ కవిత అరెస్టు అప్రజాస్వామికం



తిరుమలగిరిలో రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



ఆత్మకూరు (ఎస్) : నెమ్మికల్‌లో ధర్నా చేస్తున్న నాయకులు

మద్దిరాల : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఈడీ అరెస్టు చేయడం అప్రజాస్వామికమని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఎస్ఏ.రజాక్ అన్నారు. కవిత అరెస్టును నిరసిస్తూ శనివారం మండల కేంద్రంలోని దంతాలపల్లి–సూర్యాపేట ప్రధాన రహదారిపై బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. అనంతరం ఆయన మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో లబ్ధి పొందేందుకే కేంద్ర ప్రభుత్వం ఈడీతో కవితను అక్రమంగా అరెస్టు చేయించిందని ఆరోపించారు. కవితను బేషరతుగా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ బెజ్జంకి శ్రీరాంరెడ్డి, వడ్డాణం మధుసూదన్, సూరినేని నర్సింహారావు, పాతూరి లింగారెడ్డి, ఎంపీటీసీ శిరంశెట్టి వెంకన్న, పాలబిందెల శ్రీనివాస్, బొబ్బిలి ఉప్పలయ్య, రాజు, దామెర్ల వెంకన్న, వెలుగు వెంకన్న, తిరుమలరావు, మల్యాల నర్సయ్య, వెన్నెమల్ల జలేందర్, ఫరీద్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఆధ్వర్యంలో రాస్తారోకో

తిరుమలగిరి (తుంగతుర్తి) : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కావాలనే ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను అక్రమ అరెస్టు చేయించిందని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు సంకెపల్లి రఘునందన్‌రెడ్డి అన్నారు. కవిత అక్రమ అరెస్టును నిరసిస్తూ శనివారం బీఆర్ఎస్ నాయకులు పట్టణంలో రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీపీ నెమురుగొమ్ముల స్నేహలత, మాజీ ఎంపీపీ కొమ్మినేని సతీష్, కౌన్సిలర్లు శ్రీలత, బత్తుల శ్రీధర్, దూపటి రవీందర్, నరేష్, సురేందర్, యాకూబ్‌నాయక్, త్రిశూల్, భాషా, మల్లేష్, కృష్ణ పాల్గొన్నారు.

చివ్వెంల(సూర్యాపేట) : ఎమ్మెల్సీ కవిత అక్రమ అరెస్ట్‌ను నిరసిస్తూ శనివారం మండల కేంద్రంలోని సూర్యాపేట–ఖమ్మం రహదారిపై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. బీజేపీ కక్షపూరితంగా వ్యవహరిస్తుందని, ఎన్నికల ముందు కావాలనే అక్రమంగా కేసులు పెట్టి అరెస్ట్ చేశారని, వెంటనే ఆమెను విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు జూలకంటి సుధాకర్‌రెడ్డి, రావిచెట్టు సత్యం, నాగునాయక్, అనిల్‌నాయక్, పల్లేటి నాగయ్య, దస్తగిరి, పబ్బు సైదులు, ఖాసీం, రాజు, నాగేష్, అంజిరెడ్డి, మోహన్, మున్న సైదులు, రాములు, నాగేందర్, పాల్గొన్నారు.

తుంగతుర్తి : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. శనివారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కవితను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు గుండగాని రాములుగౌడ్, బర్ల సోమన్న, గోపగాని వెంకన్న, సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

కవిత అరెస్టును నిరసిస్తూ ధర్నా

ఆత్మకూరు (ఎస్) : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితను ఈడీ అధికారులు అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ మండలంలోని నెమ్మికల్‌లో బీఆర్ఎస్ నాయకులు శనివారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడారు. కవితను అక్రమంగా అరెస్టు చేయడం సరికాదన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు తూడి నరసింహారావు, మరల చంద్రారెడ్డి, కొనతం సత్యనారాయణరెడ్డి, బత్తుల రాజేంద్రప్రసాద్, ముద్దం కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నాగారం : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అరెస్టుకు నిరసనగా శనివారం మండల కేంద్రంలోని సూర్యాపేట–జనగాం జాతీయ రహదారిపై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య మాట్లాడారు. ఎమ్మెల్సీ కవిత అరెస్టును ప్రజలు తీవ్రంగా ఖండించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో నాయకులు గుండగాని అంబయ్యగౌడ్, చిల్లర చంద్రమౌళి, ఈదుల కిరణ్, తరాల ఆంజనేయులు, కన్నె బోయిన మల్లేష్, కుంభం కర్ణాకర్, తీగుళ్ల ప్రశాంత్, కుమార్, నరేష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



మద్దిరాల : ప్రధాన రహదారిపై నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు



చివ్వెంల(సూర్యాపేట) : రాస్తారోకో చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు



నాగారంలో ధర్నా చేస్తున్న నాయకులు

విద్యార్థులకు పరీక్ష సామగ్రి పంపిణీ



తిరుమలగిరి (తుంగతుర్తి) : విద్యార్థులకు మెటీరియల్ పంపిణీ చేస్తున్న పూర్వవిద్యార్థులు

తిరుమలగిరి (తుంగతుర్తి) : మండలంలోని జలాల్‌పురం జెడ్పీ ఉన్నత పాఠశాల పదోతరగతి విద్యార్థులకు ఆ పాఠశాల పూర్వ విద్యార్థులు శనివారం పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. విద్యార్థులు కష్టపడి చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు హుస్సేన్, ఉమ, గిరిజ, సోమేశ్వర్, సంపత్, జితేందర్, యాకయ్య, మహేష్, శ్రీరామ్, సందీప్, వెంకటేష్, రాజేష్, అజిత్, ప్రశాంత్ పాల్గొన్నారు.

మద్దిరాల : మండలంలోని ముకుందాపురం జెడ్పీ ఉన్నత పాఠశాల పదోతరగతి విద్యార్థులకు తహసీల్దార్ అమీన్‌సింగ్ శనివారం పరీక్ష ప్యాడ్లు, పెన్నులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరీక్షలో విద్యార్థులు మంచి ప్రతిభ కనబర్చి పాఠశాలకు, గురువులకు, గ్రామానికి, తల్లిదండ్రులకు పేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నోట్ పుస్తకాలు, పరీక్ష ప్యాడ్లు పంపిణీ

చివ్వెంల(సూర్యాపేట) : మండలంలోని గుంజలూరు గ్రామానికి చెందిన తండ నర్సయ్య జ్ఞాపకార్థం ఆమె కుమార్తె బత్తిన మైబుబా శనివారం స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలోని 20మంది పదోతరగతి విద్యార్థులకు నోట్ పుస్తకాలు, పరీక్ష ప్యాడ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్ఎం నర్సిరెడ్డి, ఉపాధ్యాయులు సైతులు, సైదా, శ్రీవాణి, జ్యోతి, గ్రామస్తులు అంజయ్య, రమేష్ పాల్గొన్నారు.

దాతల సహకారం అభినందనీయం

పెన్‌పహాడ్ : పేద విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం దాతల సహాయ సహకారాలు అందించడం అభినందనీయమని ఎంఈఓ నకిరేకంటి రవి అన్నారు. శనివారం మండలంలోని 11పాఠశాలల్లో పదోతరగతి విద్యార్థులకు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో విధులు నిర్వహిస్తున్న హెచ్ఈఓ చంద్రశేఖరరాజు తల్లిదండ్రులు తంగెళ్ల వెంకటలక్ష్మమ్మ–లక్షణరాజు జ్ఞాపకార్థం ఉచితంగా పరీక్ష ప్యాడ్లు, పెన్నులు, పరీక్ష సామగ్రి అందజేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ మహేందర్‌రెడ్డి, మండల నోడల్ ఆఫీసర్ వస్రాంనాయక్, ప్రమీల, ఆసీయా, జమాల్, షరీఫ్, సంధ్యారాణి పాల్గొన్నారు.



పరీక్ష ప్యాడ్లను అందజేస్తున్న దాత, అధికారులు

పాఠశాలల్లో ఘనంగా స్వపరిపాలన దినోత్సవం



అర్వపల్లి : విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న ఎంఈఓ బాలునాయక్

ఆత్మకూర్ (ఎస్) : మండలంలోని కోటపాడు ప్రాథమిక పాఠశాలలో శనివారం విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా, అధికారులుగా, ప్రజాప్రతినిధులుగా ప్రత్యేక వేషధారణతో ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం కె.వెంకటేశ్వర్లు, సీహెచ్ రమేష్, ఎం.రాణి, విద్యార్థులు నిత్యవర్ధిని, జయశ్రీ, కావ్య ఉన్నారు.

అర్వపల్లి : అర్వపల్లిలోని ప్రాథమిక పాఠశాలలో శనివారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ పాత్రలను పోషించారు. అనంతరం ప్రతిభ చూపిన వారికి ఎంఈఓ బి.బాలునాయక్ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం ఎం.యాకలక్ష్మి, ఉపాధ్యాయులు వై.వెంకటేశ్వరరావు, బాలజీ, రేణుక, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

గర్భిణులు, బాలింతలకు పోషకాహారం తప్పనిసరి



సమావేశంలో మాట్లాడుతున్న సీడీపీఓ కిరణ్మయి

పెన్‌పహాడ్ : గర్భిణులు, బాలింతలు తప్పనిసరిగా పోషకాహారం తీసుకోవాలని సీడీపీఓ కిరణ్మయి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్వాడ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. చిరుధాన్యాలు, తల్లిపాల ప్రాముఖ్యతపై గర్భిణులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో శిశు సంక్షేమ శాఖ జిల్లా కో ఆర్డినేటర్ కృష్ణ, అర్బన్ సూపర్‌వైజర్ ఝాన్సీ, మండల సూపర్‌వైజర్ వెంకటమ్మ, అంగన్‌వాడీ టీచర్లు భాస్కరమ్మ, ఊర్మిళ, సుజాత, విజయ, వసంత పాల్గొన్నారు.

కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



సమావేశంలో పాల్గొన్న నాయకులు

మద్దిరాల : తెలంగాణ ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని భవన నిర్మాణ కార్మిక సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు కామల్ల నవీన్ డిమాండ్ చేశారు. శనివారం మండల కేంద్రంలో నిర్వహించిన సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డులోని సంక్షేమ నిధులను ఏ ఇతర రంగాలకు కేటాయించొద్దని, భవన నిర్మాణ కార్మికుల సంక్షేమాని మాత్రమే ఖర్చు చేయాలని కోరారు. జిల్లాలో కార్మికుల క్లెయిములు పెండింగ్‌లో ఉన్నాయని, అధికారులు తక్షణమే స్పందించి వాటిని పరిష్కరించాలని అన్నారు. అనంతరం సంఘం మండల నూతన కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా మరికంటి ఉపేందర్, ఉపాధ్యక్షుడిగా సుంచు గోపయ్య, మాతంగి వెంకన్న, కార్యదర్శిగా బర్పటి శ్రీనివాస్, సహాయ కార్యదర్శిగా రామకృష్ణ, బర్పటి వెంకటయ్య, కోశాధికారిగా పడిశాల నాగరాజు, సభ్యులు పలువురు ఎన్నికయ్యారు. కార్యక్రమంలో జి.సతీష్, చెడుపాక రాంబాబు, ఈర్లాల కిరణ్, లింగయ్య, అంజయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

'పది' పరీక్షల ఏర్పాట్ల పరిశీలన

చివ్వెంల(సూర్యాపేట) : మండలంలో పదోతరగతి పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని మండల విద్యాధికారి కె.గోపాల్‌రావు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. ఆయన వెంట చీఫ్ సూపరింటెండెంట్ శైలజ, హెచ్ఎం కళారాణి పాల్గొన్నారు.

అర్వపల్లి : అర్వపల్లిలోని జెడ్పీహెచ్ఎస్, కేజీబీవీలలో సోమవారం నుంచి పదోతరగతి పరీక్షలుప్రారంభంకానున్నాయి. ఈ నేపథ్యంలో శనివారం ఆయా కేంద్రాల్లోని తరగతి గదుల్లో నంబర్లు వేశారు. రెండు కేంద్రాలలో ఉమ్మడి మండలానికి సంబంధించి 11పాఠశాలలకు చెందిన 320మంది విద్యార్థులు పరీక్షలు రాయనున్నట్లు ఎంఈఓ బాలునాయక్ తెలిపారు. సీఎస్‌లు, డీఓలు భాస్కర్, రామారావు, వెంకటేశ్వర్లు, వెంకన్న ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత

అర్వపల్లి : మండలంలోని బొల్లంపల్లి గ్రామానికి చెందిన గద్దగూటి జానయ్య, అతడి కుమారుడు విఘ్నేష్ ఇద్దరు ఇటీవల మృతిచెందారు. మృతుడు జానయ్య వెస్టీజ్ కంపెనీలో ఏజెంట్‌గా పనిచేస్తున్నాడు. కాగా ఆ కంపెనీ సిబ్బంది, ఏజెంట్లు తమ వంతు సాయంగా శనివారం మృతుడి కుటుంబానికి రూ.77,070ల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో సయ్యద్ సుల్తాన్, విజయ్‌క్రాస్, భవానీ, సతీష్, శ్రీను, వెంకటేష్ పాల్గొన్నారు.

ఆత్మకూరు (ఎస్) : మండలంలోని ఏపూర్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు కోడూరు ఎల్లయ్య ఇటీవల గుండెపోటుతో మృతి చెందాడు. ఈ సందర్భంగా ఆయన కుటుంబాన్ని శనివారం పార్టీ గ్రామ నాయకులు పరామర్శించి రూ.18వేల ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో రజిత సుధాకర్, ఎంపీటీసీ దామిడి మంజులశ్రీనివాస్, బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు ఎస్‌కె బషీరుద్దీన్ ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

నూతనకల్ : మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో ఆదివారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ట్రాన్స్‌కో ఏఈ ప్రణయ్ శనివారం తెలిపారు. మద్దిరాల మండలంలోని పోలుమళ్లకు ఉదయం 7గంటల నుంచి 9గంటల వరకు, తాళ్లసింగారం గ్రామానికి 9గంటల నుంచి 11గంటల వరకు, మూడుతండాకు 11గంటల నుంచి 1గంట వరకు, నూతనకల్, మిర్యాల, మాచనపల్లి గ్రామాలకు మధ్యాహ్నం 3గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు వివిధ మరమ్మతుల కారణంగా నిలిపివేయనున్నట్లు ఆయన తెలిపారు.

వడ్డెర్లను విస్మరించిన ప్రభుత్వం



సమావేశంలో మాట్లాడుతున్న బాలకృష్ణ

నాగారం : ప్రభుత్వం రాష్ట్రంలో 16కులాలకు కార్పొరేషన్ ఏర్పాటు చేసి వడ్డెర్లను విస్మరించిందని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు అలకుంట్ల బాలకృష్ణ అన్నారు. శనివారం తిరుమలగిరిలో నిర్వహించిన వడ్డెర కులస్తుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో వడ్డెర కులానికి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చిందన్నారు. ప్రతి ఒక్క వడ్డెర బిడ్డ కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపి అండగా నిలిచారని అన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి వడ్డెర కులానికి న్యాయం చేయాలని కోరారు. సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు సూర వెంకన్న, దండుగుల సైదులు, రాజేష్, శివరాత్రి రవి, రాంబాబు, అంజయ్య, లక్ష్మణ్, నాగరాజు, కళింగం పాల్గొన్నారు.